క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మేడిపల్లి: మేడిపల్లిలోని ప్రధాన రహదారిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం 11కేవీ మేడిపల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 7.30 నుంచి 11గంటల వరకు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినాయక్‌నగర్, ఓంవిహార్ కాలనీ, భరత్‌పురి కాలనీ, మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన రవళి కుమార్తె ఎం.సంధ్యారాణికి కల్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన చెక్కును బుధవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా..



కుషాయిగూడ: తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి(టీపీఆర్ఎస్) మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చీరికొటి మాణిక్యరఘుకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారం ప్రేమ్‌కుమార్ బుధవారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. పేద విద్యార్థులు, అనాథలు, వితంతువులకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆయనను ఈ పదవి వరించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో పదవి అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.


వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు



పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్


మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలో అవసరమైన చోట వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. నాచారం హిందూ శ్మశానవాటిక, ఎర్రగకుంటలోని ఈద్గా, హెచ్ఎంటీనగర్ మసీద్, పోలీస్‌స్టేషన్ వెనుకాల ఉన్న ఎస్సీ శ్మశానవాటికలో వీధి దీపాల ఏర్పాటు కోసం రూ.7.5 లక్షల వ్యయంతో సిమెంట్ పోల్స్ ఏర్పాటు పనులకు బుధవారం కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. విద్యుత్ ఏఈ ప్రత్యూష, లైన్‌మెన్ ఉమేష్, బీఆర్ఎస్ నేతలు మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, భిక్షపతి, సాయిలు, బుచ్చన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



అల్వాల్: భారత్ జాగృతి మల్కాజిగిరి నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా శోభాగౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు భారత్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనకు బాధ్యతలు అప్పగించారని ఆమె తెలిపారు. బుధవారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.

లయోలాలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు



సదస్సులో వక్తలు, అధ్యాపకులు

అల్వాల్: అల్వాల్‌లోని లయోలా అకాడమీలో అగ్రికల్చర్ టెక్నాలజీ అండ్ అలైడ్ సైన్సెస్‌లో పురోగతిపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఈ మేరకు అకాడమీ ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్‌జె జోజిరెడ్డి నేతృత్వంలో సదస్సు విజయవంగా నిర్వహించారు. డాక్టర్ మణిమురుగన్ పౌల్ట్రీ వ్యాపారంపై వేడి, ఒత్తిడి నిర్వాహణ ప్రభావంపై మాట్లాడారు. డాక్టర్ సావీందర్ కౌర్ మిల్లెట్స్‌తో పాటు మిల్లెట్ల ప్రపంచంపై మాట్లాడారు. అనంతరం వివిధ సాంకేతిక కార్యక్రమాలు, సంస్థాగత కార్యక్రమాల్లో పాల్గొన్న అధ్యాపకులతో పాటు ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, విద్యార్థులకు అవార్డులను అందజేశారు. అకాడమీ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆహారం..ఆరోగ్యం

ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన భోజనం

- ఉదయం పూట విద్యార్థులకు రాగిజావ
- మధ్యాహ్న భోజనంలోనూ ఆకు కూరలు
- ఇష్టంగా తినేలా వెజిటెబుల్ బిర్యానీ
- పోషకాహార లోపం అధిగమించడమే లక్ష్యం



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు పోషకాహార లోపంతో బాధపడొద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాగిజావ అందించేందుకు నిర్ణయించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన మెనూలో వెజిటబుల్ బిర్యానీని చేర్చగా, ఉదయం రాగిజావ అందించేలా చర్యలు చేపట్టింది. చాలామంది పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తుండగా ఉదయం వచ్చే సమయంలో ఖాళీ కడుపుతో వస్తున్నట్లు గుర్తించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడంలేదు. ఫలితంగా రక్తహీనత ‚పోషకాహార లోపం కనిపించడంతోపాటు తరగతి గదుల్లో నీరసంగా, అనాసక్తిగా కనిపిస్తున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఉదయం విరామ సమయంలో రాగిజావ అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. దశాబ్ది ఉత్సవాల్లో మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రి మల్లారెడ్డి ప్రకటించారు. దీనికి అనుగుణంగా జిల్లాలోని 505 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 90 వేల మంది విద్యార్థులకు రాగిజావ అందించేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని 1,932 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే 2.73 లక్షల విద్యార్థులకు కూడా రాగిజాగి అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

మధ్యాహ్న భోజనం మెనూలోనూ మార్పులు..

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం పిల్లలకు వారానికి మూడుసార్లు గుడ్డు అందజేస్తుండగా, కూరలతో అన్నం వడ్డిస్తున్నారు. ఇక మీదట గ్రేటర్‌తో సహా శివారు మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో పలు పాఠశాలల్లో కొత్త మెనూ అమలు చేయడంతో పాటు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సరకులను సరఫరా చేయనున్నట్లు పేర్కొంటున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు సన్నాహాలు మొదలుపెట్టారు.

మార్పునకు నాంది..

గత విద్యాసంవత్సరంలో అమలైన మెనూలో పలు మార్పులు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి వారంలో ఒక రోజు వెజిటబుల్ కర్రీ అందించనున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (1–5 తరగతులు) పిల్లలకు అన్నం వండి పెట్టినందుకు రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.5.45, ఉన్నత పాఠశాల(6–10 తరగతులు) విద్యార్థులకు రూ.8.17 చొప్పున కూరగాయలు, ఇతర ఖర్చులకు చెల్లిస్తున్నారు. కొత్త విధానం అమలుతో గ్రేటర్‌తో సహా శివారు మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో మూడున్నర లక్షలకు పైగా విద్యార్థులకు మేలు జరగనుంది. పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తే ఆరోగ్యానికి దోహదపడుతుంది. కేంద్రం ప్రభుత్వం కొత్త విధానాన్ని నిర్దేశించడం బాగుందని, దీన్ని సక్రమంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లా పేరు	ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
హైదరాబాద్	631	1,08,635
మేడ్చల్–మల్కాజిగిరి	505	90,301
రంగారెడ్డి	1301	1,65,203
మొత్తం	2,497	3,64,139

నూతన మెనూ ఇలా..

సోమవారం – కిచిడీ, గుడ్డు.
మంగళవారం – అన్నం, సాంబారు.
బుధవారం– అన్నం, ఆకుకూరపప్పు, గుడ్డు.
గురువారం – వెజిబుల్ బిర్యానీ.
శుక్ర, శని – అన్నం, ఆకుకూర పప్పు.
హైదరాబాద్‌తో పాటు శివారు మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇలా ఉంది.

తగిన చర్యలు తీసుకుంటున్నాం

మధ్యాహ్న భోజన నూతన మెనూను అమలు చేస్తాం. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇస్తాం. మరోవైపు నిత్యావసర సరకులు, కూరగాయలను కాంట్రాక్టర్లు సరఫరా చేయాలని ఆదేశాలున్నాయి. అప్పటి వరకు నిర్వాహకులతో భోజనాన్ని అందిస్తాం . ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో చర్యలు తీసుకుంటాం.

– ఐ.విజయకుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి

జిల్లాలో మొదటి మహిళా పోలీస్‌స్టేషన్ ఉప్పల్‌లో..

- మొదటి మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా మంజుల
- గతంలో సరూర్‌నగర్‌లో విధులు నిర్వర్తించిన అనుభవం
- 11 పీఎస్‌ల పరిధిలోని సమస్యలను చెప్పుకునేలా..
- ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే మహిళా పీఎస్



మహిళా పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు అప్పగిస్తున్న మంత్రి మహమూద్ అలీ, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

ఉప్పల్: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మొట్టమొదటి మహిళా పోలీస్‌స్టేషన్ ఉప్పల్‌లో బుధవారం కొలువుదీరింది. హోంమంత్రి ఎండీ మహమూద్ అలీ, జిల్లా మంత్రి చామకూర మల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించి మొదటి మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంజులకు బాధ్యతలను అప్పగించారు. సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించే మంజులను ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా నియమించారు.

- 2002 బ్యాచ్‌కు చెందిన ఆమెకు మహిళా చట్టాలపై ఎంతో అవగాహన ఉంది. ఎన్నో కేసుల పరిష్కారంలో కీలక ప్రాత పోషించారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన అనుభవం కూడా ఉంది. మల్కాజిగిరి, కుషాయిగూడ డివిజన్ల పరిధిలోని 11 పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యలను ఒక్కచోటే చెప్పుకునేందుకు వీలుగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఈ మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.
- మహిళల పట్ల జరిగే అమానుష ఘటనలు, డొమెస్టిక్ వాయిలెన్స్, గృహహింస, అత్తమామ, భర్త వేధింపులు, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, సైకాలజీ వాయిలెన్స్, బెదిరింపులు, సెక్స్‌వల్ హరాస్‌మెంట్ తదితర సమస్యలను చెప్పుకునేందుకు మహిళా పోలీస్‌స్టేషన్ ఉపయోగపడుతుంది.

చర్లపల్లి పోలీసుస్టేషన్ ప్రారంభం

కుషాయిగూడ: చర్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసుస్టేషన్‌ను బుధవారం హోంమంత్రి మహమూద్ అలీ, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, రాచకొండ సీపీ చౌహాన్‌తో కలిసి ప్రారంభించారు. పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో భాగంగానే జనాభా ప్రాతిపదికన నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. అనంతరం చర్లపల్లి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఐలా చైర్మన్ రోషిరెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి, స్థానిక నేతలు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, దప్పు గిరిబాబు, కనకరాజుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లిలో పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి మల్లారెడ్డి తదితరులు

జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం



గౌతంనగర్‌లో జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్/గౌతంనగర్: తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన ఉద్యమం మరువలేనిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతంనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేంకుమార్, జితేంద్రనాథ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో..

తెలంగాణ మట్టిలో తొలిపొద్దు పొడిచినలాంటి వారు ఆచార్య జయశంకర్ అని గాయకుడు గూడ అంజయ్య అన్నారు. అల్వాల్ గోల్నాక చౌరస్తాలోని జేఏసీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రొ. జయశంకర్ వర్ధంతి వేడుకలో ఆయనతో పాటు మత్స్యశాఖ చైర్మన్ పిట్ట రవీందర్, మల్లెపల్లి లక్ష్మయ్యతో పాటు జేఏసీ నాయకులు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎల్ యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్.శివశంకర్, వై.శివకుమార్, జి.రాజయ్య, ఎన్.శ్రీనివాస్, నిర్మల, లక్ష్మీ, పీబీ ఓంకార్, ఏసుకుమార్, నిమ్మ అశోక్‌రెడ్డి, రవిశంకర్, పి.ఎల్‌జి.శంకర్ తదితరులు ఉన్నారు.

మల్లాపూర్ వార్డు కార్యాలయంలో..

మల్లాపూర్: వార్డు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్, కుంటి కృష్ణ, మల్లేష్, పీఆర్. ప్రవీణ్, నాగరాజు, శ్రీహరి, మన్నెం, సూర్య, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం



లక్ష్మీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: పేదలు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతంనగర్ డివిజన్ సంతోష్‌నగర్‌కు చెందిన దంత వైద్యురాలు లక్ష్మీ కొంతకాలంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలతో పాటు వృద్ధులకు చేయూత అందిస్తోంది. ఆమె సేవలను గుర్తించి బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు

హబ్సిగూడ: వెంకట్‌రెడ్డినగర్‌లోని ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి నూతన కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రటరీ, కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ హాజరయ్యారు. కమిటీకి చైర్మన్‌గా కార్పొరేటర్ కక్కిరేని చేతన, కో–చైర్మన్‌గా డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావు, మెంబర్ సెక్రటరీగా డాక్టర్ మంజులవాణి, సత్తిరెడ్డి, వెంకటరమణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చేతన మాట్లాడుతూ.. వెంకట్‌రెడ్డినగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్నారు. రోగులకు మౌలిక సదుపాయాల కల్పనకు ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. బీజేపీ నాయకులు ఎల్లాచారి, పూజారి సోమయ్యగౌడ్, రాగి లతావెంకట్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో కార్పొరేటర్ చేతన, డాక్టర్, వైద్య సిబ్బంది

రాష్ట్రానికి ఆధ్యాత్మిక వైభవం



ఆనంద్‌బాగ్ ఆలయంలో పూజల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



నాచారం మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చర్చిలు, మజిద్‌లలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. అన్ని మతాలకు ప్రాధాన్యం ఇచ్చారని, రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అన్నారు.



ఇందిరానగర్ కాలనీలోని కట్ట మైసమ్మ ఆలయంలో కార్పొరేటర్ ప్రభుదాస్



రామంతాపూర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

నిరుపేద విద్యార్థికి చేయూత

కుషాయిగూడ: పోలీసు ఉద్యోగ పరీక్షలో అర్హత సాధించిన ఓ విద్యార్థికి చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, దప్పు గిరిబాబు చేయూతనందించారు. చర్లపల్లికి చెందిన కృష్ణనాయక్ కుమారుడు నరసింహనాయక్ ఇటీవల పోలీసు ఉద్యోగ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకావాల్సి ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజు చెల్లించకపోవడంతో అతడి సర్టిఫికెట్లు ఇంజినీరింగ్ చదివిన కొమ్మురి ప్రతాపరెడ్డి కళాశాలలోనే ఉండిపోయాయి. సుమారు లక్షన్నర వరకు డబ్బులు చెల్లించాల్సి ఉండటంతో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని ఆశ్రయించారు. ఆయన చర్లపల్లి డివిజన్ నేతల దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కళాశాల యాజమాన్యంతో మాట్లాడి ఫీజులో రాయితీ ఇప్పించడంతో పాటు మిగతా ఫీజు చెల్లించడానికి కావాల్సిన ఆర్థిక సాయాన్ని అందజేసి సర్టిఫికెట్లను ఇప్పించినట్లు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రెడ్యా నాయక్ తదితరులు ఉన్నారు.



నరసింహనాయక్‌కు సర్టిఫికెట్లను అందజేస్తున్న జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, దప్పు గిరిబాబు

ఆరోగ్య యోగం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో పలువురు యోగాసనాలు వేశారు. నిత్యం యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని పలువురు యోగా గురువులు సూచించారు. నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని, బిజీ జీవితంతో పాటు మారుతున్న జీవన శైలి కారణంగా త్వరగా రోగాలు చుట్టుముడుతున్నాయని, నిత్యం యోగా చేస్తే పెద్ద రోగాల నుంచి సైతం తప్పించుకోవచ్చని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆరోగ్యకరమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో..



హబ్సిగూడ రవీంద్రనగర్ కాలనీలో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



బోడుప్పల్‌లోని జేజీఆర్ హైస్కూల్‌లో యోగా చేస్తున్న కరస్పాండెంట్ గంగరాజు, విద్యార్థులు



ఆర్‌కేపురంలో యోగా చేస్తున్న గోపు రమణారెడ్డి, ఇతరులు



డిఫెన్స్ కాలనీలోని భవన్స్ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



రామంతాపూర్ నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



మౌలాలిలో యోగా దినోత్సవంలో కార్పొరేటర్ సునీత



చర్లపల్లి జైలులో..



చర్లపల్లి ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..



ఎల్లారెడ్డిగూడ అనురాగ్ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు